


# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్పార్ట్ ఎడిషన్

EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 191 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 3 +https:www.prajarepublic.com + వెల - 1/-

శనివారం 15 ఫిబ్రవరి 2025

RNI No: APTEL/2023/87888

Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


## డిపోర్టేషన్ విమానంపై సీఎం విమర్శలు.. భాజపా కౌంటర్ పోస్టు

పంజాబ్‌కు చెడ్డ పేరు తీసుకొచ్చేందుకే అక్రమ వలసదారుల విమానాన్ని అమృత్సర్ తీసుకొస్తున్నారని ఆ రాష్ట్ర సీఎం. భగవంత్ మాన్ చేసిన ఆరోపణలపై భాజపా స్పందించింది.

**దిల్లీ, ఫిబ్రవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** అక్రమ వలసదారుల తరలింపు నేపథ్యంలో అమెరికా నుంచి వస్తున్న విమానాలు అమృత్సర్ విమానాశ్రయంలో దిగుతుండడంపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. పంజాబ్ను అప్రతిష్ఠపాలు చేయడానికే కేంద్రం ఈ పని చేస్తోందని ఆయన చేసిన ఆరోపణలను భాజపా ఖండించింది. యూఎస్ నుంచి వచ్చే విమానాలకు అమృత్సర్ దగ్గర కాబట్టే ఆ విమానాశ్రయాన్ని ఎంచుకున్నారని భాజపా జాతీయ అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్ పేర్కొన్నారు.



ఇటువంటి సున్నితమైన విషయాలను రాజకీయ లబ్ధి గురించి వినియోగించుకోవడం సరైన చర్య కాదని అన్నారు. భగవంత్ మాన్ ఈ అంశాన్ని రాజకీయం చేస్తున్నారని.. ముఖ్యమంత్రి తన స్థాయికి తగ్గట్టుగా నడుచుకోవాలని మండిపడ్డారు. ఈ విషయంపై అవగాహన లేని పంజాబ్ సీఎం కుట్ర సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఆన్‌ఆద్మీ పార్టీ నేతలు దేశ భద్రత గురించి ఎప్పుడూ పట్టించుకోరని.. రాజకీయాలు చేయడానికి ఎక్కడ అవకాశం దొరుకుతుందా అని ఎదురుచూస్తుంటారని భాజపా ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ విమర్శించారు. "అక్రమ వలసదారులతో ఇప్పుడు రెండో విమానం వస్తోంది. ఇది కూడా అమృత్సర్ విమానాశ్రయంలోనే దిగనుంది. అమృత్సర్నే ఎందుకు ఎంపిక చేసుకుంటున్నారు. దిల్లీలో ఎందుకు దించడం లేదు. పంజాబీలు మాత్రమే అక్రమంగా వలస వెళతారని ప్రచారం చేయడానికా? ఈ విషయంపై విదేశాంగ శాఖ సమాధానం చెప్పాలి" అంటూ పంజాబ్ సీఎం భగవంత్ మాన్ కేంద్రంపై మండిపడ్డారు. భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుట్రలో భాగంగానే అక్రమ వలసదారులను తీసుకొస్తున్న రెండో విమానాన్ని కూడా ఇక్కడే దించుతుందని ఆరోపించారు. అక్రమ వలసదారులను తిరిగి పంపించే కార్యక్రమంలో భాగంగా అమెరికా మరో రెండు విమానాల్లో భారతీయులను భారత్కు పంపనుంది. తొలి విమానం 119 మందితో శనివారం రాత్రి 10 గంటలకు అమృత్సర్లో దిగనుంది. రెండో విమానం ఆదివారం ల్యాండయ్యే అవకాశాలు ఉన్నాయి. తొలి విమానంలో రానున్న 119 మంది భారత వలసదారుల్లో 67 మంది పంజాబ్కు చెందినవారు. మిగతా వారు హరియాణా (33), గుజరాత్ (8), ఉత్తరప్రదేశ్ (3), గోవా (2), మహారాష్ట్ర (2), రాజస్థాన్ (2), హిమాచల్ ప్రదేశ్(1), జమ్మూకశ్మీర్కు చెందినవారు ఒకరు ఉన్నారు.

## ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించిన వారిపై రెడ్‌బుక్ అమలవుతుంది: మంత్రి లోకేశ్

దళిత యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలు కెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు.

**అమరావతి, ఫిబ్రవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్న ఆయన.. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వైకాపా నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పామన్నారు.



తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బంది పెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచకపాలన ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి.. చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారని గుర్తు చేశారు. ప్రెస్మీట్లు పెట్టి పెట్టి ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తే... అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని నారాలోకేష్ దుయ్యబట్టారు.

## ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం:భట్టి

ఫ్యూచర్ సిటీని నెట్రో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** ఫ్యూచర్ సిటీని నెట్రో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.



"ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చుకున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన సాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని భట్టి అన్నారు.

## టెక్నాలజీ ఉపయోగించుకొని నేరాలను నియంత్రించాలి: హోంమంత్రి అనిత

చిన్నారులపై అత్యాచారాలు చాలా దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత వ్యాఖ్యానించారు.

**అమరావతి, ఫిబ్రవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో మహిళలు ఎక్కువగా ఉండటం శుభపరిణామమన్నారు.



"సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. దొంగలు చాలా తెలివి మీరిపోయారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరం. టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలి. ఆన్లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో చాలా కేసులు ఛేదించొచ్చు. బాధితులకు అండగా నిలిచేందుకు మనమంతా ఏకమవుదాం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుదాం" అని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.

## కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

కర్నూలు మెడికల్ కళాశాలలో చదువుదున్న ఓ విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించింది.

**కర్నూలు, ఫిబ్రవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు మెడికల్ కళాశాలలో చదువుదున్న ఓ విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించింది. ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కళాశాలలోని వసతి గృహంలో శనివారం ఉదయం పురుగుల మందు తాగింది. గమనించిన తోటి విద్యార్థులు యాజమాన్యానికి ఈ విషయాన్ని తెలియజేశారు. ఆమెను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. ఐసీయూలో చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం:సీఎం చంద్రబాబు

ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**కందుకూరు, ఫిబ్రవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నెల్లూరు జిల్లా కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. "పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది.



అక్టోబరు 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్ శాఖకు అప్పగించాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒకరోజు కేటాయించాలి. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు. చెత్తను పునర్వినియోగం చేసి.. సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం" అని చంద్రబాబు హెచ్చరించారు.

## రుషికొండ కాంట్రాక్టర్కు బిల్లులు ఎందుకు చెల్లించారు? :మంత్రి పయ్యావుల ఆగ్రహం

రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అమరావతి, ఫిబ్రవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్కు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు ఎందుకు చెల్లించారంటూ ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై మండిపడ్డారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

అదే సంస్థ చేపట్టిన వేరే పనులకు బిల్లులు చెల్లించినట్లు అధికారులు వివరణ ఇచ్చారు. వేరే బిల్లులైనా సరే.. ఎందుకు చెల్లించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో దీని గురించి చెప్పినా.. వినకుంటే ఎలా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ కాంట్రాక్టర్‌కు ఏయే పనులకు బిల్లులు చెల్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. చెల్లింపుల కోసం ఎవరైనా సిఫార్సు చేశారా? సొంత నిర్ణయమా? అంటూ ప్రశ్నించారు. ఆ కాంట్రాక్టర్ చేపట్టిన ఏ పనులకైనా ఇకపై చెల్లింపులు చేయొద్దని మంత్రి స్పష్టం చేశారు. సీఎం లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.



## హైదరాబాద్‌లోని వల్లభనేని వంశీ ఇంట్లో ఏపీ పోలీసుల సోదాలు

వైకాపా నేత వల్లభనేని వంశీ ఇంట్లో పోలీసులు సోదాలు చేపట్టారు.

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** తెదేపా కేంద్ర కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్ను అపహరించి దాడి చేసిన కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా వైకాపా నేత వల్లభనేని వంశీ ఇంట్లో ఏపీ పోలీసులు సోదాలు చేపట్టారు.

హైదరాబాద్ రాయదుర్గంలోని వంశీ నివాసంలో పోలీసులు తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి వంశీ ఫోన్పై పోలీసులు దృష్టి సారించారు. దీనిని స్వాధీనం చేసుకుంటే కేసుకు సంబంధించిన కీలకమైన ఆధారాలు లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. హైదరాబాద్లో అరెస్టు చేసే సమయంలో ఆయన సెల్ఫోన్ దొరకలేదు. వ్యక్తిగత సహాయకుడి ఫోన్ను గురువారం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. దీనిని ఫోరెన్సిక్ ల్యాబ్కు పంపించారు. వంశీ సెల్ఫోన్ను స్వాధీనం చేసుకునేందుకు కోర్టు అనుమతి కోరుతూ విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో ఇప్పటికే పోలీసులు పిటిషన్ వేశారు. ఫోన్ తమ చేతికి వస్తే గుట్టు వీడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల దృష్టి నుంచి తప్పించుకునేందుకు వంశీ రెగ్యులర్ కాల్స్ కాకుండా వాట్సప్లో మాట్లాడుతుంటారని తెలిసింది. ఈ నేపథ్యంలో ఫోన్కు సంబంధించి ఐపీడీఆర్ వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు. ఆయన ఎవరెవరితో టచ్లో ఉన్నారన్నది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇతర నిందితుల గాలింపులో ఈ సెల్ఫోన్ కీలకం కానుంది. పరారీలో ఉన్న నిందితుల కోసం మరో బృందం గాలింపు చేపడుతోంది.



## క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే ఖచ్చితంగా కోలుకుంటారు: బాలకృష్ణ

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని మరింత విస్తరించనున్నామని ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు.



**హైదరాబాద్, ఫిబ్రవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని మరింత విస్తరించనున్నామని ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు. హైదరాబాద్లోని క్యాన్సర్ ఆస్పత్రిలో ఆంకాలజీ యూనిట్ను ప్రారంభించిన అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. ఇవాళ పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసీయూను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటారని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్లోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని బాలకృష్ణ తెలిపారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి తిమింగళాలు

## నెలలో లక్షల్లో అక్రమ సంపాదన




### కోట్లకు మించిన సబ్ రిజిస్టర్ల ఆస్తులు

- ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్
- కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులదే హవా
- కర్నూలు, కల్లూరు కార్యాలయాల్లో ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్లు



పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో

**కర్నూలు బ్యూరో, ఫిబ్రవరి 15 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి తిమింగలాలు రాజ్యం ఏలుతున్నాయి. ఈ కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్లుగా ఎవరు వచ్చిన వారి సంపాదన మాత్రం నెలకు లక్షల్లో ఉంటుందన్న విమర్శలు గుప్పు మంటున్నాయి. అందుకే ఎంత లంచం అయినా ఇచ్చి ఇక్కడికి పోస్టింగ్ వేయించుకుంటారు. అతి తక్కువ నెలలు గడవక ముందే వారి సంపాదన లక్షల్లో ఉంటుంది అని చర్చ కొనసాగుతుంది. అక్కడ ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేసి తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఇక్కడ ప్రవేట్ వ్యక్తులదే ఇష్టారాజ్యాంగా మారింది. అధికారుల కంటేముందుగా వీరు రేటు నిర్ణయం చేస్తారని చర్చ కొనసాగుతుంది. అంత కరెక్ట్‌గా ఉన్న కూడా అక్కడ వారు చెప్పిన రేటు ముడుపులుగా చెల్లిచుకోవాలి. లేకుంటే ఏదో ఒక తిరకాసు పెట్టి డాకుమెంట్‌ను రిజిస్టర్‌కు అనుమతి ఇవ్వరు. చేసేది ఏమి లేక కొనుగోలు దారులులు అడిగినంత ముడుపులుగా ఇవ్వక తప్పడం లేదు. కర్నూలు, కల్లూరు కార్యాలయాల్లో ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్లు పని చేస్తున్నారు.



ఇక్కడ పని చేస్తే చాలు ఆస్తులు అమంతంగా కోట్లకు పెరిగి పోతాయని తెలుస్తుంది. జిల్లాలో 24 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా నంద్యాలకు డిమాండ్ ఎక్కువ. రెండవది కర్నూలు, కల్లూరు మూడవ స్థానంలో ఉంటాయి. ఇక్కడ రిజిస్ట్రేషన్లు కూడా ఎక్కువ. సబ్ రిజిస్ట్రార్లుగా పనిచేసేందుకు పోటీ పడతారు. ఎందుకు అంటే ఆదాయం లక్షల్లో ఉంటుంది. ఈ పోస్టుకు కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్ట్రార్‌గా రావాలంటే 65 లక్షలు ఇస్తే చాలు పోస్ట్ గ్యారెంటీ. ఇక నంద్యాల సబ్ రిజిస్ట్రార్ పోస్టుకు ఎక్కువ డిమాండ్ ఉంటుంది. చూస్తే దిమ్మ తిరిగి పోతుంది. అక్షరాలా కోటి రూపాయలు ఇస్తేనే నంద్యాల సబ్ రిజిస్ట్రార్ పోస ఇస్తారని అక్కడ పని చేస్తున్న కొంత మంది చెప్పకనే చెబుతున్నారు. ఇక్కడ కర్నూలు కంటే ఎక్కువ డబ్బు వస్తుందని చర్చ కొనసాగుతుంది. అందుకే ఒకవేళ లంచం తీసుకుంటూ సస్పెండ్ అయినా కేవలం నెల రోజుల్లో తిరిగి పోస్ట్ దక్కించుకుంటారు. ఇది ప్రస్తుతం జరుగుతున్నదే.


### స్టాంప్ వెండర్ల ఇష్టా రాజ్యం

రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద స్టాంప్ వెండర్లు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. అధికారుల అండదండలతో ఇష్టం వచ్చిన రేట్లకు స్టాంపులు విక్ర ఇస్తున్నారు. 100 రూపాయల స్టాంప్ ఏకంగా 400 రూపాయకు విక్రస్తున్నారు. అవసరం బట్టి రూ.500 అమ్ముతారు. రూ.50, రూ.20, రూ.10లకు స్టాంపులకు ఎక్కువ డిమాండ్ ఉంది. ఈ డిమాండ్ బట్టి ఎక్కువ రేట్లకు ఇస్తారు. ఇందుకు ప్రధాన కారణం ఉంది. రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంపులు విక్రయించే షరాఫ్‌కు 100 రూపాయల స్టాంప్ వెండర్‌కు ఇవ్వాలి అంటే వందకు వంద ఇవ్వాలి. అలా ఇస్తే బయట ఎంతకు అయినా వారు వెండర్ అమ్ముకోవచ్చు. అందుకు అక్కడ షరాఫ్‌కు ముడుపులు చెల్లిస్తారు.



### రెండు నెలలుగా కార్యాలయంలో స్టాంప్ విక్రయాలు లేవు

గత రెండు నెలలుగా రిజిస్ట్రార్ కార్యాలయం(షరాఫ్) స్థాపంపులు విక్రయించే రూమ్‌లో విక్రయాలు జరగడం లేదు. దీంతో స్టాంప్ కొనుగోలు దారులు ఇబ్బంది పడుతున్నారు. ఎక్కువ ధరకు స్టాంప్ వెండర్ల వద్ద కొనుగోలు చేయక తప్పడం లేదు. గత ప్రభుత్య హయాంలో అసలు స్టాంపులు రిజిస్ట్రార్ కార్యాలయంకు సరఫరా నిలిపి వేశారు. స్టాంప్ వెండర్లుకు మాత్రం స్టాంపులు వచ్చేవి. తెలుగు దేశం ప్రభుత్యం వచ్చాక కార్యాలయాలకు స్టాంపులు మళ్ళీ విడుదల చేసింది. స్టాంప్ వెండర్లకు మేలు చేసేందుకు విక్రయాలు చేయడం లేదని విమర్శిస్తున్నారు. షరాఫ్ స్వలాభం కోసం ఇలా చేసస్తున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్కడ అందరూ దొంగలే. స్టాంప్ వెండర్ల నుండి ఆదాయం బాగానే ఉంది.



### ఎలాంటి ఆస్తులు అయినా రిజిస్టర్ కావాలంటే.. ముడుపులు ఇలా ఇవ్వాలి

భూములు అయినా ఇండ్లు ప్లాట్లు ఏది రిజిస్టర్ చేయించుకున్న వారు మార్కెట్ విలువకు ఉదాహరణకు 10 లక్షల విలువ ఉన్న ఆస్తికి 4 వేల రూపాయలు ఇవ్వాలి లక్షలు పెరిగే కొద్దీ సబ్ రిజిస్ట్రార్‌కు పండుగే. ఎలాంటి తాకరార్లు లేకున్నా ఇవ్వాలిసిందే. ఒక వేళ ఏదయినా పొరపాటు ఉండి సవరించి రిజిస్టర్ చేయాలి అంటే సెంట్ ప్లాటుకు 30 వేలు ఇవ్వాలిసి ఉంటుంది. అదే విధంగా వసూలు చేస్తున్నారని కొనుగోలు దారులు ఆవేదన చెందుతున్నారు. ఇక రికార్డ్ రూమ్‌లో చేతితో రాసిన ఈసీ తీసుకోవాలంటే ప్రభుత్య ఫీజు 3 వందలు ఇక్కడ ఏడాదికి 200 వందలు తీసుకుంటారు. అంటే 10 సంవత్సరాలకు రెండు వేలు ఇవ్వాలి. కంప్యూటర్ సెక్షన్‌లో చెక్ స్లిప్ తీసుకోవాలంటే 500 రూపాయలు అమ్మిన వారు ఎక్కువ అయితే 1000 ఇవ్వాలని వాపోతున్నారు. కొత్త సొసైటీకి ఫర్మ్ రిజిస్ట్రేషన్‌కు ఫీజు కట్టిన 3 వేలు చెల్లించాలి. సొసైటీ రేనివల్‌కు 1500 ఇవ్వాలి అని వాపోతున్నారు.

### రాయల సీమ జిల్లాలాలకు కర్నూలులోనే కౌన్సిలింగ్

రాయలసీమ జిల్లాలైన కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు కర్నూలులోనే కౌన్సిలింగ్ జరుపుతారు. ఎక్కడికి పోస్టింగ్ కావాలన్నా అక్కడికి ఇక్కడ నుండి ఓకే చేస్తారు. అమరావతికి లిస్ట్ వెళుతుంది. ఇక్కడ అంత సెట్ అయ్యాక పేర్లు ఓకే చేసిన వారికే పోస్ట్ దక్కుతుంది. అంటే అన్ని లావాదేవీలు ముందుగానే చేసుకుంటారు. అటెండర్ స్థాయి నుండి సబ్ రిజిస్ట్రార్ స్థాయి వరకు ఇక్కడే పోస్టులు నిర్ణయం అవుతాయని తీసుస్తుంది.



### ఇక స్వీయ సవరణ దస్తావేజు పొరబాటుకు

స్వీయ సవరణ దస్తావేజులో ఒక వేళ తప్పులు జేరిగితే కొన్న వారు సవరణ చేసుకోవచ్చు. ఈ వెసులు బాటు సరి చేసునవచ్చని ప్రభుత్యం జీవో కూడా విడుదల చేసింది. ఇది ఉచితంగా చేసుకోవచ్చు. కానీ అవగాహన లేని వాళ్ళు ఆస్తి విలువకు భయపడి అక్కడ వాళ్ళు అడిగింత చెల్లించి సవరణ చేసుకుంటున్నారు. ఆస్తి లక్షలు దాటితే లక్ష వరకు వసూలు చేస్తున్నారని తెలిసింది. ఆయకం దస్తావేజుకు ఆస్తి విలువకు రెండు శాతం ఇవ్వాలని చెబుతున్నారు.

### కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా వసూళ్లు ఇలా

కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కర్యాలయాల్లో ఆస్తులు కొనుగోలు దారులు తాము కొనుగోలు చేసిన ఆస్తులు రిజిస్టర్ చేయించుకోవాలంటే అక్కడ అంత సరిగా ఉన్నా ముడుపులు ఇచ్చుకోవాలి. లేకుంటే ఎదో ఒక తిరకాసు పెడతారు. ఒక్కో దానికి ఒక రేటు ఉంటుంది. ఇక్కడ అవినీతి నిరోధక శాఖ కూడా అడపా దడప దాడులు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇందుకే అక్కడ పనిచేసే వారికి భయం లేకుండా ముడుపులు తీసుకుంటున్నారన్నారని విమర్శలు ఉన్నాయి.

### ఈసీలకు, నకలుకు ఇలా


ఆస్తి ఎవరి పేరు మీద ఉందో తెలుసుకునేందుకు ఈసీ తీస్తారు. ఈ విధంగా ప్రభుత్య ఫీజు 350 రూపాయలు ఉంది. అయితే 600 రూపాయలు వసూలు చేస్తారని వాపోతున్నారు. నకలు తీసుకోవాలంటే 350 రూపాయలు ఇక్కడ 600 వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. మ్యారేజ్ సర్టిఫికెట్ తీసుకోలి అంటే ఫీజు 600 వందలు కట్టాలి ఇక్కడ సరాసరి 4వేలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అంటున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయమంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని ప్రజలు విమర్శిస్తున్నారు.


ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్




## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1564:** ఆధునిక విజ్ఞాన శాస్త్ర పితామహునిగా పేరొందిన భౌతిక శాస్త్రవేత్త గెలీలియో గెలీలి జననం. (చిత్రంలో)
- **1827:** అమెరికాకు చెందిన ప్రాట్ & విట్నీ కంపెనీ స్థాపకుడు ఫ్రాంసిస్ ప్రాట్ జననం.
- **1869:** ఉర్దూ కవి మీర్జా గాలిబ్ మరణం.
- **1921:** చరిత్రకారుడు, బీహార్‌కు చెందిన రచయిత రాధాకృష్ణ చౌదరి జననం.
- **1948:** హిందీ కవయిత్రి సుభద్రాకుమారి చౌహాన్ జననం.
- **1956:** వెస్టిండీస్‌కు చెందిన క్రికెట్ క్రీడాకారుడు డెస్మండ్ హేన్స్ జననం.
- **2001:** మానవుని జన్యువు పూర్తి నిర్మాణం నేచర్ పత్రికలో ప్రచురితమైంది.
- **1739:** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి.


గెలీలియో గెలీలి


ఫ్రాంసిస్ ప్రాట్


మీర్జా గాలిబ్


రాధాకృష్ణ చౌదరి


సుభద్రాకుమారి చౌహాన్


డెస్మండ్ హేన్స్


జన్యువు


సేవాలాల్ మహరాజ్

రిపబ్లిక్ స్పోర్ట్స్

## ది హండ్రెడ్ లీగ్లోకి ఐపీఎల్ ఫ్రాంచైజీలు.. పాక్ ఆటగాళ్లకు కష్టమేనా?

ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ది హండ్రెడ్ లీగ కు ప్రత్యేకమైన ఫ్యాన్బస్ ఉంది. ఇందులో ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీగా పెట్టుబడులు పెట్టాయి.



ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ లీగుల్లోకి ఎంటరవుతున్నాయి. ఇప్పటికే సౌతాఫ్రికా20 లీగ్, సీపీఎల్, ఎంఎల్సీ లీగుల్లో ఐపీఎల్ ఫ్రాంచైజీలకు వాటాలు ఉన్నాయి. ఇప్పుడు ఇంగ్లండ్కు చెందిన 'ది హండ్రెడ్' లీగ్ లోనూ భారీ మెత్తం ఇన్వెస్ట్ చేయడం గమనార్హం. ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లఖ్నవూ సూపర్ జెయింట్స్, సన్రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యాలు దాదాపు రూ.3,257 కోట్లను పెట్టుబడులుగా పెట్టాయి. దాదాపు 30 శాతం వాటాను ఇవి కొనుగోలు చేశాయి. అయితే, ఇప్పుడు అందరి మదిలో మెదిలే ఒకేఒక్క ప్రశ్న ఏంటంటే.. పాకిస్థాన్ ప్లేయర్లను ఈ లీగ్లో ఆడేందుకు అనుమతిస్తారా? లేదా? ఎందుకంటే ఐపీఎల్ లో ఇప్పుడు వారికి ఎలాంటి అనుమతి లేదు. సౌతాఫ్రికా 20 లీగ్లోని మూడు సీజన్లలోనూ ఏ పాక్ ప్లేయర్ లేకపోవడం ఇక్కడ ప్రధాన అంశం. అయితే, ది హండ్రెడ్లో అలాంటి పరిస్థితి ఉండకపోవచ్చని ఈసీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రిచర్డ్ గౌల్డ్ వెల్లడించాడు. "ఇతర లీగుల్లో ఏం జరుగుతుందో మాకు తెలుసు. కానీ, ఇక్కడ మాత్రం అలా ఉండదు. భారత టీవీ మార్కెట్తో పోలిస్తే మాకు ఓవర్సీస్ మార్కెట్ చాలా ముఖ్యం. మాకు ప్రపంచవ్యాప్తంగా చాలామంది ఇన్వెస్టర్లు ఉన్నారు. ఇప్పుడు ఐపీఎల్ ఫ్రాంచైజీల ఇన్వెస్ట్మెంట్ తప్పకుండా అదనపు విలువ తీసుకొస్తుందనడంలో సందేహం లేదు. ఓవర్సీస్ బ్రాడ్కాస్ట్ హక్కులు మరింత పెరుగుతాయి. భారత క్రికెటర్లు ది హండ్రెడ్కు అందుబాటులో ఉండరు. బీసీసీఐ దీనిపై స్పష్టతతో ఉంది. అయితే, టీమ్ ఇండియా క్రికెటర్లు కూడా ఇందులో ఉంటే బాగుంటుందనే ఆలోచనా మాకు ఉంది. వారిని ఇప్పుడు కౌంటీ క్రికెట్లో చూస్తున్నాం" అని గౌల్డ్ తెలిపారు.

## రష్మిక వ్యాఖ్యలపై కన్నడ వాసుల ఆగ్రహం

'చావా' ప్రమోషన్స్‌లో భాగంగా నటి రష్మిక చేసిన వ్యాఖ్యలపై కన్నడ వాసులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.



దక్షిణాదితోపాటు ఉత్తరాదిలో వరుస సినిమాలు చేస్తూ కెరీర్లో దూసుకెళు_న్నారు. నటి రష్మిక. ఆమె శుక్రవారం విడుదలైన 'ఛావా'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఇదిలాఉండగా, ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. "నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూ- స్తుంటే ఎంతో సంతోషంగా ఉంది" అని ఆమె అనడం ప్రస్తుతం కర్ణాటకలో చర్చకు దారితీశాయి. ఆమె వ్యాఖ్యలను పలువురు కన్నడవాసులు తప్పుపడుతున్నారు. ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. 'విరాజ్పేట్ (రష్మిక సొంతూరు) హైదరాబాద్కు ఎప్పుడు వచ్చింది? ఈ విషయం మాకు తెలియలేదు..!', 'వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు సొంతూరు గురించి చెప్పడానికి వచ్చిన సమస్య ఏమిటి? అంటూ పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. కర్ణాటకలోని కొడగు జిల్లా విరాజ్పేటకు చెందిన రష్మిక 'కిరిక్ పార్టీ'తో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చారు. 'ఛలో'తో తెలుగులోకి అడుగుపెట్టారు. తెలుగులో వరుస విజయాలు అందుకున్న ఆమె స్టార్ హీరోయిన్గా పేరు తెచ్చుకోవడమే కాకుండా హిందీ పరిశ్రమలోనూ హీరోయిన్గా రాణిస్తున్నారు. తెలుగు, తమిళంతో పాటు హిందీలోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను విశేషంగా అలరిస్తున్నారు. ఇదిలాఉండగా, రష్మిక ఈవిధమైన ట్రోలింగ్స్ ఎదుర్కోవడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలోనూ ఆమె కన్నడిగుల ఆగ్రహానికి గురయ్యారు. 'పుష్ప ది రైజ్' విజయం తర్వాత ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె స్టూడెంట్గా ఉన్నప్పుడు తాను ఓ అందాల పోటీలో పాల్గొని విజయం అందుకున్నానని, పేపర్లో వచ్చిన తన ఫొటో చూసి ఓ నిర్మాణసంస్థ తనకు హీరోయిన్గా అవకాశం ఇచ్చిందని చెప్పింది. అయితే, తనకు మొదటి అవకాశాన్ని ఇచ్చిన పరంవా నిర్మాణసంస్థ పేరు చెప్పడానికి ఆమె ఏమాత్రం ఆసక్తి కనబర్చలేదు. దీనిపై కన్నడ సినీప్రియులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆమె సినిమాలు బ్యాన్ చేయాలంటూ ఆన్లైన్లో పోస్టులు పెట్టిన విషయం విధితమే.

### ఈ ఏడాదిలో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్.. 'ఛావా' తొలిరోజు కలెక్షన్ ఎంతంటే!

శంభాజీ మహారాజ్ జీవిత కథతో ప్రేక్షకుల ముందుకువచ్చి తన కెరీర్లోనే హిట్ను సొంతం చేసుకున్నారు బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్. ఆయన, రష్మిక ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'ఛావా'.



ఫిబ్రవరి 14న విడుదలైన ఈ సినిమా అన్ని ప్రాంతాల్లో మంచి వసూళ్లను తన ఖాతాలో వేసుకుంటోంది. ప్రీ సేల్ బుకింగ్స్లోనే 5 లక్షల టికెట్స్తో హవా చూపిన ఈ హిస్టారికల్ ఫిల్మ్ తొలిరోజు రూ.31 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఈ ఏడాదిలో బాలీవుడ్లో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా రికార్డు నెలకొల్పింది. ఇటీవల విడుదలైన అక్షయ్కుమార్ స్కై ఫోర్స్ తొలిరోజు రూ.15.30 కోట్లు వసూలు చేసి ఇప్పటివరకు మొదటిస్థానంలో ఉండగా.. తాజాగా 'ఛావా' ఈ స్థానాన్ని కైవసం చేసుకుంది. విక్కీ కౌశల్ కెరీర్ లోనే ఈ స్థాయి ఓపెనింగ్స్ రాబట్టిన చిత్రంగా 'ఛావా' నిలిచింది. ఈ సినిమాపై సోషల్ మీడియా వేదికగా విమర్శకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా విక్కీ, రష్మికలు వారి పాత్రలకు జీవం పోశారంటూ పోస్టు పెడుతున్నారు. విక్కీ కౌశల్ భార్య కత్రినాకైఫ్ ఎక్స్ వేదికగా ఈ సినిమా పై పోస్ట్ పెట్టారు. విక్కీ నటన చూసి తాను ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. "శంభాజీ మహారాజ్ పాత్రకు జీవం పోశావు. చివరి 40 నిమిషాలు అద్భుతంగా ఉంది. దీన్ని వర్ణించడానికి మాటలు రావడం లేదు. నీ కెరీర్లోనే ఉత్తమ చిత్రంగా ఇది నిలిచిపోతుంది. నీ ప్రతిభను చూస్తుంటే గర్వంగా ఉంది. ఈ సినిమాలోని అందరూ వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారు" అంటూ చిత్రబృందానికి అభినందనలు తెలిపారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

## తమన్‌కు ఖరీదైన కానుక ఇచ్చిన బాలకృష్ణ

సంగీత దర్శకుడు తమన్‌ను సర్ప్రైజ్ చేశారు నటుడు బాలకృష్ణ. తమన్ ప్రతిభను అభినందిస్తూ ఖరీదైన కానుక అందించారు.



సంగీత దర్శకుడు తమన్‌కు స్పెషల్ సర్ప్రైజ్ ఇచ్చారు నటుడు నందమూరి బాలకృష్ణ. తమన్ ప్రతిభను అభినందిస్తూ భారీ కానుక అందించారు. ఈమేరకు తాజాగా ఖరీదైన పోర్షే కారును కొనుగోలు చేసి తమన్కు గిఫ్ట్ ఇచ్చారు. కెరీర్ పరంగా మరెన్నో విజయాలు అందుకోవాలని ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ హైదరాబాద్లోని క్యాన్సర్ ఆస్పత్రిలో ఆంకాలజీ యూనిట్ ప్రారంభోత్సవంలో ఆయన తమన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "తమన్ నాకు తమ్ముడితో సమానం. వరుసగా నాలుగు హిట్లు ఇచ్చిన తమ్ముడికి ప్రేమతో కారు బహుమతి ఇచ్చాను. భవిష్యత్తులోనూ మా ప్రయాణం ఇలాగే కొనసాగుతుంది" అని అన్నారు. హీరో బాలకృష్ణ - మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కాంబినేషన్కు మంచి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. బాలయ్య నటించిన 'డిక్టేటర్', 'అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' ఇటీవల విడుదలైన 'డాకు మహారాజ్ చిత్రాలకు తమన్ స్వరాలు అందించారు. ఆయా చిత్రాల విజయంలో మ్యూజిక్ ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకుంది. ఈనేపథ్యంలో 'డాకు మహారాజ్' ఈవెంట్లో తమన్ని ఉద్దేశించి బాలయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నందమూరి తమన్ కాదు.. ఎన్బీకే (నందమూరి బాలకృష్ణ) తమన్" అంటూ సంగీత దర్శకుడికి కొత్త పేరు పెట్టారు. బాలయ్య నటిస్తోన్న సరికొత్త చిత్రం 'అఖండ 2' చిత్రానికి కూడా తమన్ స్వరాలు అందిస్తోన్న విషయం తెలిసిందే.

## అప్పుడు అమ్మ చెప్పిన మాటలు ఇప్పుడు అర్థమయ్యాయి:కంగనా

తాజాగా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టారు నటి కంగనా రనౌత్. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చిన్నతనంలో తల్లి చెప్పిన మాటలను గుర్తుచేసుకున్నారు.



సినీ, రాజకీయ రంగాల్లో బిజీగా ఉన్న కంగనా రనౌత్ తాజాగా వ్యాపారరంగంలోకి అడుగుపెట్టారు. హిమాచల్లోని మనాలిలో కేఫ్ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తూ తన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పుడు తన తల్లి చెప్పిన మాటలు ఇప్పుడు అర్థమయ్యాయన్నారు."ఒక మహిళగా ఇంటి పనులకు ఎక్కువ సమయం కేటాయించాలని అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. ఊరగాయ, నెయ్యి తయారుచేయడం, కూరగాయలు ఎలా పండించాలో నేర్చుకోమని చెప్పేది. ఆ మాటలు నాకు తెలివితక్కువగా అనిపించేవి. అవి నేర్చుకోవడం వల్ల ఏమీ ఉపయోగం ఉండదనుకున్నాను. దేశంలోనే చిన్న వయసులో ధనవంతురాలైన మహిళల్లో నేను ఒకదాన్ని అని అనుకునేదాన్ని. కానీ, ఆమె మాటలకు అర్థం ఏంటో ఇప్పుడు అర్థమైంది. నేను కేఫ్ ప్రారంభించాను. మా అమ్మ ఈరోజు ఎంతో సంతోషంగా ఉంది. నేను పరిణతి చెందానని, తెలివైనదాన్ని అయ్యానని ఆమె భావిస్తోంది" అని చెప్పారు. ప్రేమికుల రోజు సందర్భంగా కంగనా వ్యాపారాన్ని ప్రారంభించారు. ఈవిషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "నా చిన్ననాటి కల 'ది మౌంటెన్ స్టోరీ' హిమాలయాల నడిబొడ్డున వికసించింది. ఈ కేఫ్ కేవలం భోజనం చేసే ఒక ప్రదేశం కాదు.. నా తల్లి వంటగది సువాసనలకు నిలయం" అని రాశారు.

## ఇంటి చిట్కాలు


## గంజినీటిని పారబోస్తున్నారా, కొన్ని వంటల్ని గంజినీటితో చేస్తే వాటిలోని పోషకాలన్నీ అందుతాయి, అవేంటంటే

చిన్నతనంలో అన్నం వండిడనప్పుడు గంజి తీసేవారు. వాటిని సూప్‌లా తాగేవారు. కానీ, రోజులు పెరిగే కొద్దీ ఈ గంజిని తీయట్లేదు. తీసినా పారబోస్తున్నారు. కానీ, ఈ గంజిని ఎలా వాడాలో తెలుసుకోండి.

గంజిలో ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చాలా లాభాలున్నాయి. ఇదివరకటి రోజుల్లో గంజిని సూప్‌లా తీసుకునేవారు. కానీ, రాన్రాను అది తగ్గింది. పారబోయడం, చెట్లకి పోయడం, ఇతర పనులకి వాడుతున్నారు. కానీ, వీటిని కూడా మనం రోజువారీ వంటల్లో వాడుకోవచ్చు. వాటిలోని గుణాలను పొందొచ్చు. వీటివల్ల వంటలకి రుచి పెరుగుతుంది. పైగా పోషకాలన్నీ అందుకున్నవారవుతారు. కొంచెం ఆలోచించి మనం రోజూ ఈ నీటిని వంటల్లో పోసి వండొచ్చు. దీంతో వంటలకి రుచి పెరుగుతుంది.



### సాస్, గ్రేవీస్




సాసెస్, గ్రేవీస్ చేసినప్పుడు ఈ నీటితో చేయండి. చాలా టేస్టీగా వస్తాయి. ఇందులోని స్టార్చ్ వంటలకి సిల్కీ టెక్చర్‌ని ఇవ్వడమే కాకుండా ఎక్స్‌ట్రా థిక్‌నెస్‌ని యాడ్ చేస్తుంది. కాబట్టి, హ్యాపీగా వాడుకోవచ్చు.

### స్మూతీస్



మనం స్మూతీస్ చేసుకునేటప్పుడు వాటిలో నీటిని పోసి గ్రైండ్ చేస్తుంటాం. అలా కాకుండా బియ్యం నీటిని పోసి గ్రైండ్ చేస్తే అందులోని విటమిన్స్, మినరల్స్ మనకి అందుతాయి. ఫ్లేవర్ కూడా బాగుంటుంది. పండ్లు, ఆకుకూరలని ఈ బియ్యం నీటితో మిక్సీ పట్టి తాగడం వల్ల హెల్దీ డ్రింక్ తాగినవారవుతారు.

### బేకింగ్



బేక్ చేసేటప్పుడు చాలా మంది నీరు లేదా పాలని వాడతారు. అలాంటప్పుడు కొన్ని సార్లు ఈ నీటిని కూడా వాడొచ్చు. బియ్యంలోని స్టార్చ్ కారణంగా బేక్ చేసిన ఫుడ్ టెక్చర్స్, టేస్ట్ చాలా బాగుంటుంది. దీని వల్ల బేకింగ్ ఫుడ్స్ సాఫ్ట్, ఫ్లఫీగా కూడా వస్తాయి.

### ఉడికించేందుకు



సాధారణంగా మనం ఇళ్లలో క్వినోవా, ఇతర గ్రెయిన్స్‌ని ఉడికిస్తుంటాం. అలాంటప్పుడు నార్మల్ నీరు పోస్తుంటారు. అలా కాకుండా ఓ సారి ఈ గంజినీటిని పోసి ఉడికించండి. దీని వల్ల టెక్చర్, టేస్ట్ చాలా బాగా పెరుగుతుంది. రెగ్యులర్‌గా వాడితే మంచి రిజల్ట్స్ ఉంటాయి. కూరల్ని ఉడికించేందుకు కూడా ఈ నీటిని వాడొచ్చు. దీని వల్ల కూడా కూరల రుచి పెరుగుతుంది.

### సూప్స్



ఈ రైస్ వాటర్‌ని మనం మంచి సూప్స్‌లా తయారుచేసుకోవచ్చు. మీరు వేరే ఇతర సూప్స్ చేసినప్పుడు అందులో ఈ నీరు పోయండి. దీంతో రుచి పెరుగుతుంది. చికెన్ నూడుల్స్ సూప్స్, వెజిటేబుల్ సూప్స్ ఇలా వేటికైనా ఈ నీటితో వండి చాలా టేస్టీగా ఉంటాయి. ఈ నీటితో ఓట్స్ వంటివి వండితే చాలా మంచిది. దీని వల్ల ఓట్స్ రుచి బాగుంటుంది. పోషకాలు కూడా అందుతాయి.

### వాడే ముందు



అయితే ఈ నీటిని వాడే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటేగంజినీటిని బాగా వడపోయాలి.మొత్తం గంజినీటితోనే కాకుండా కొద్దిగా యాడ్ చేయాలి. లేదంటే వంటల రుచి పూర్తిగా మారిపోతుంది. స్టార్చ్ ఎక్కువగా ఉంటుంది. తాజా బియ్యం నీటిని వాడడం వల్ల టేస్ట్ బాగుంటుంది.